# సాయిబాబా
# తొమ్మిది గురువారాల వ్రతము

## పరిచయం

మహాకాలుని పుణ్యక్షేత్రమైన ఉజ్జయిని నగరంలో నిషాజాని జన్మించినారు. నిషాజాని గారి అసలు పేరు నితాజాని. బంధు మిత్రులు ఆమెను ఆప్యాయంగా నిషా అని సంభోదిస్తూ వచ్చారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ఆమె బాల్యం గడిచింది. ఆమె భావనలు ఆధ్యాత్మిక దృక్పథంలో సాగాయి. దేవుడు ఒక్కడే అన్న సాయి మంత్రం, ఆమె మనస్సులోని ఆత్మవిశ్వాసం, సహప్రాణులపై కారుణ్యం, అనేక బాధలు సెగల మధ్య పరస్పర సహనం ఐకమత్యం మానవతావిలువలు మున్నగునవి ఆమెను చిన్నప్పటి నుంచే ప్రభావితం చేసాయి. పరమాత్మను ప్రేమించాలంటే మానవుడు తన సంసార బంధాలను పరిత్యజించడం అవసరం లేదని ఆమె యొక్క ధృఢ విశ్వాసం. సంసార సాగరంలో మానవుడు తన యొక్క ఆత్మను, బుద్ధిని, మనస్సును, సంపదను తన శక్త్యానుసారంగా సమర్పించవచ్చును.

ప్రస్తుతం నిశాజాని గారు ఒక ఉపాధ్యాయినిగా ఉద్యోగం చేయుచున్నారు. శ్రీ సాయిబాబా యొక్క అనుగ్రహముతో వీరు రచించిన గుజరాతి పుస్తకం 2000 సంవత్సరంలోముద్రించబడినది. హిందీ అనువాద తీవ్ర అవసరం గుర్తించి 2002 సంవత్సరంలో హిందీ అనువాద పుస్తకం వెలువడినది.

భగవస్వ్వరూపమైన సాయినాథుని మహత్యమును తమ జీవితంలలో భక్తుల హృదయాలలో మెదలాలని తన స్వానుభావమును ఇతరులతో పంచుకొని వీటి ద్వార సాయినాథుని మహిమను ఖ్యాతిని ప్రపంచ నలములాల వ్యాపించాలనే ఆశయంతో "సాయి భవాని" "దత్త భవాని" ని ప్రేమతోను శ్రద్ధతోను భక్తితోను ధ్యానం చేయాలని రచయిత యొక్క ముఖ్య ఉద్దేశం. ప్రారంభంలో ఈ పుస్తకం ఉచితంగా భక్తులకు వితరణ చేయబడినది. ఈ తొమ్మిది గురువారముల వ్రతములు ఆచరించు సాయిభక్తులు సుఖశాంతులతో ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలతో దేదీప్యమానంగా జీవిస్తారు. ఈ పుస్తకం భక్తులందరికీ ఉచితంగా ఇవ్వాలంటే ముద్రణ ఖర్చు పెరుగుతుంది. ఇది మా శక్తికి అతీతం కావున ఈ పుస్తకానికి కనీసధర నిర్ణయించ బడినది.

ఈపుస్తకం ముద్రించడానికి ముఖ్య కారణం కలియుగంలో సాయిబాబా భక్తిని ప్రతి ఇంటికి ప్రవహింప చేయడానికి సాయిబాబా మహత్యం తెలియచేయడానికి సాయి భక్తిని పెంపొందిచడానికి ప్రపంచంలోని భక్తులందరు సుఖంగా జీవించాలని, సాయి భక్తులుగామా భావన, కర్తవ్యం.

# సాయిబాబా అందరిని కాపాడు గాక

ప్రకాశీకులు

సాయిబాబా! సర్వ మానవులతో సహా నాకు వరం ప్రసాదించుము,
అలా సంభవించడంతో నాకు ప్రాప్తం కానిదేదిఉండబోదు, అలాగే సర్వ మానవాళికిని.

ఈ ఆధునిక భారత దేశంలో అగ్రగణ్యులైన మహాత్ములలో ఒకరైనా శ్రీ సాయిబాబా షిరిడి స్థలంలో 60 సంవత్సరాలు జీవించారు. ఆ షిరిడి ప్రదేశం ఒక పుణ్యక్షేత్రంగా, ఒక గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా ఎదిగింది. తన యొక్క అత్యాకర్షక, ఆధ్యాత్మిక అయస్కాంతం అనే ప్రజ్వరిల్లు జ్యోతితోనే సాయిబాబా అనేక భక్తులను తనవైపుకు మళ్ళించాడు. ఈ నాటికీ సాయిబాబా ఒక చలనాత్మకమైన ధార్మిక శక్తి అనేది భక్తుల ఆవాహన. ఆధ్యాత్మిక జీవనానికై ప్రాపంచిక సుఖములకై అనేకానేక భక్తులు ఒక చలనాత్మకమైన ధార్మిక శక్తిగా సాయిబాబాను ఆవాహన చేసుకుంటున్నారు.

ఈ తొమ్మిది గురువారముల వ్రతము ఆచరించు భక్తుల యొక్క అనుభవములే సాయిబాబా యొక్క ఆధ్యాత్మిక ప్రతిభ. ఆ మహాత్ముడు ఎన్నో సంవత్సరములకు మునుపే నిర్యాణంచెందెను. మనకు సాయిబాబాపై గొప్ప ఆత్మవిశ్వాసం ఉన్నది. ఈ వ్రతం గుజరాత్ రాష్ట్రంలో అతి జనాదరణ పొందినది. మిగతా భాషలకు చెందిన సాయిభక్తుల హితం కోరి ఈపుస్తకం మరాఠీ, తమిళం, కన్నడం మరియు ఆంగ్లంలో కూడా అనువదించి ముద్రించబడినది.

ఈ రచనను తెలుగు భాషలో సరళంగా అనువదించడమనే గొప్ప వరమును మహా సదవకాశమును ప్రసాదించిన శ్రీ సాయి భగవానుని పాదములకు హృదయ పూర్వకముగా ప్రణమిల్లుచున్నాను. నా కుటుంబంపై శ్రీ షిర్డీ సాయిబాబా చూపుతున్న కరుణకు మేము జీవితాంతం ఋణపడి ఉందుము.సాయినాథుని మా హృదయ సింహాసములపై సదా ప్రతిష్టించి ఉంచాలనియు, సాయినాథుని పాదపద్మములచే మాకు శరణం అందాలని పరమాత్మను నిరంతరం ప్రార్తించుచున్నాను.

**ఈ పూజ కర్తవ్యమును నాకు అందించిన వారికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు.**

**తెలుగు అనువాదకుడు**

**పసుపులేటి రామచంద్ర పాపయ్య నాయుడు**

మూడు ముత్యాల తొలి పలుకులు

## షిరిడిలో వేప చెట్టు క్రింద ఒక పదహారేళ్ళ బాలునిగా సాయిబాబా తొలి సారిగా కనిపించినాడు

ఈ భూమినే తన మాతగాను, ఆ పరమాత్మనే తన పిత గాను స్వీకరించి ఈ లౌకిక జీవనంలోమునిగి యున్న జీవులను మరియు బాధలను అనుభవించుచున్న మానవ సముదాయమును ఉద్ధరించడానికై సాయిబాబా అవతరించాడు.

మహాత్ములకుకులమేది? మతమేది? హృదయమలలో కరుణాభావములు ప్రవహించాలని, శాంతిని నెలకొల్పాలని మరియు సమస్త మానవాళిని ముక్తి మార్గములో తీసుక వెళ్ళాలన్నదేమహాత్ముల ధ్యేయం. ఈ కరుణామయుడు "దేవుడు ఒక్కడే"అని చాటి చెప్పి ఈ పరమ సత్యమును భక్తుల అనుభవంతో ఎఱుగుటకు మార్గదర్శకుడయ్యెను. "నీ పూర్వ జన్మ లోపముతో కూడినది. నీ భవిష్యత్తు అనిశ్చతం కనుక ఏ లోపం లేని నీ వర్తమాన కాలమును వృధా చేసుకోకు." సాయిబాబా యొక్క దివ్య మంత్రములు (ఆత్మ విశ్వాసం) నిరంతర శ్రమ (పట్టుదల) అనునదే సాయిబాబా యొక్క దివ్య మంత్రములు. ఇక మనిషి చేయాలన్నది ఏమనగ సాయిబాబాను సంపూర్ణ భక్తితో నిరంతరం స్మరించడమే!

తన దైవంపై ఎప్పుడైతే భక్తునికి స్థిరమైన విశ్వాసం, అనన్య భక్తి ఉండునో ఆప్పుడే భగవంతుడు అతని ప్రార్థనలను మన్నించును. సాయిబాబా యొక్క"ధుని" లాగే సాయినాథునిపై భక్తి సహితం మన హృదయంలలో ఊజ్వలంగా తేజోమంతం కావాలి. మనలోని "ఆత్మవాణి"ని వింటూ పరిమళ మకరందాన్ని ఆస్వాదించడానికై సాయీనాథుని భక్తితో సేవించి పారవశ్యం చెందాలి.

"పరమాత్ముడా నీ అంతరాత్మలోనే స్థితుడై ఉండగా బాహ్యా ప్రపంచములో భగవంతుని అన్వేషించనేల అని సాయినాథుడు తన భక్తులను ప్రశ్నించి జ్ఞానోపదేశం చేసాడు. ఏ భక్తుడైతే సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో సాయిబాబాకు శరణాగతుడగునో అతని సమస్త బాధలను ఆపదలను తొలగించి సంరక్షించును" దు:ఖ పరిస్థుతులలో నీకు అండగా ఉండును, ఆని తన భక్తులకు అభయం ఇచ్చాడు. సాయిభక్తులు నిశ్చయంగా సాయి భగవానుని దర్శనమును, కృపను అనుభవించెదరు.

ఏభక్తుడు తన సకల సంపదను, తన శరీరమును, తన ఆత్మను సాయినాథుని పాదముకు సమర్పించునో ఆ భక్తునికి శ్రీ సాయిబాబా సదా ఋణపడి ఉండును. భక్తులు తమ భాధలనే బరువుని ఆ కృపా కరుణ బాబా పై మోపితే ఆ కరుణామయుడు ఆ భక్తుల కొరకై ఆ భాధలను తాను మోయుచుతూ వాటిని కడతేర్పును. ఎప్పుడెప్పుడు ధర్మమునకు హాని సంభవించునో మరియు అధర్మము ప్రజలు చూచునో భగవంతుడు ఆయా సమయములందు తన కర్తవ్యపాలన కొరకై అనేక రకాల రూపములందు అవతరించును. సత్పురుషుల రక్షణకుగాను, దుష్టులను శిక్షించడానికి గాను మరియు ధర్మమును నెలకొల్పుటకు గాను ఈవిశ్వంలో యుగ

యుగాలందు పరమాత్ముడు అవతరించుచునే ఉండును. ఈ అవతారములలో శ్రీషిరిడి సాయిబాబా అవతారమొకటి.

శ్రీ షిరిడి సాయిబాబా మీది భక్తి పరమ అయస్కాంతంలా కోట్లాది ప్రజలను ఆకర్షిస్తోంది. ఎవరికి తెలుసు సాయిబాబా యొక్క కులం, మతం? సాయినాథుడు మహ్మదీయుల పవిత్ర మత గ్రంధం ఖురాన్ లోని ఊపదేశములను అనర్గలంగా పాడెను. హిందూ వేదములలోని శ్లోకములను సందర్భానుసారంగా వినపించెను. తన ద్వార హిందూ ముస్లింల మధ్య పరమ బాంధవ్యమును పెంపొందించాడు. సాయినాథుడు తన భక్తులకు వారి వారి ఇష్ట దైవముల స్వరూపంలోనే అధ్భుత దృష్టిని ప్రసాదించాడు.అతి అదృష్టవంతులైన భక్తులకు బాబా శ్రీకృష్ణుని గాను, శివుని గాను, శ్రీరామచంద్రునిగాను  మరియు సాయినాథుని అవతారంగాను వారి స్వప్నములందు దర్శనమిచ్చి వారిని భక్తి పారవశ్యంలో ముంచాడు.

ఈనాటికి నిర్యాణం చెందిన ఎన్నో సంవత్సరముల తరువాతనూ సాయినాథుని పవిత్రఆత్మ సాయిబాబా భక్తులు తమ బాధలనుండి ఆ సాయినాథుని పవిత్ర ఆత్మయే తమను రక్షిస్తుందని ప్రత్యక్షానుభవంతో తెలుసుకుంటున్నారు. సాయినాథుడు తన జీవతంలో ఎన్ని మహాత్యములను గావించినాడో లెక్కపెట్టడానికి సాధ్యంకాదు. సాయినాథుని అయస్కాంతం లాంటి ఆధ్యాత్మిక శక్తి ఆయన భక్తులను ఆకర్షిస్తూనే ఉండును. ఎప్పుడైతే సాయిభక్తులు తమ నిరాశలను, దు:ఖములను సాయినాథునికి విన్నవించుతూ ప్రార్ధించెదరో అప్పుడు అ కరుణామయుడు అ దీనుల కన్నీటిని తుడుచును. ఆ భక్తులు దు:ఖ పరిస్థితులలో సాయిబాబా కృపను అనుభవించెదరు.

## దైవమే సాయిబాబా

ఏ భక్తుడైతే తన సంపూర్ణ విశ్వాసంతో సాయిబాబా పాదపద్మములందు శరణాగతుడై ఈ నవగురువారముల శ్రీ సాయి వ్రతమును ఆచరించునో అతని యొక్క సర్వ ప్రార్ధనలు, కోరికలు నిశ్చయముగా ఫలించునదే కాకా సకల విఘ్నములూ నివారించబడును.

## శ్రీ సాయి కష్టనివారణ స్తోత్రం

ఓం
అవిఘ్నమస్తు
సాయినాథాయ నమ:
ప్రథమం సాయినాథాయ నమ: - ద్వితీయం ద్వారకామాయినే
తృతీయం తీర్ధరాజాయ - చతుర్థం భక్తవత్సలే
పంచమం పరమార్ధాయ - షష్టించ షిరిడివాసనే
సప్తమం సద్గురునాథాయ - అష్టమం అనాథనాథానే
నవమం నిరాడంబరాయ - దశమం దత్తావతారమే
యాతాని దవనామాని త్రిసంధ్యపదే నిత్యం
సర్వకష్ఠభయోన్ముక్తో సాయినాథగురు కృపా

(ఈ సాయినాథ కష్టనివారణ స్తోత్రం రోజుకు ౩ సార్లు 11 పర్యాయములు ఎవరు పఠిస్తారో వారి సర్వ కష్టాలు తొలుగును)

## నవగురువార సాయిబాబా వ్రత ఆచరణ నియమాలు

1. ఏ భక్తుడైన స్త్రీ పురుష వయస్సు భేదము లేకుండా ఈ వ్రతమును ఆచరించవచ్చును.
2. ఏ కులము వారైన సరే, ఏ మతము వారైనా సరే ఈ వ్రతమును ఆచరించవచ్చును.
3. ఈ వ్రతమును సంపూర్ణ ఆత్మవిశాసంతో మరియు అత్యంత భక్తితోనూ ఆచరించినచో మహాత్వపూరితమైన ఫలము ప్రాప్తించును.
4. ప్రార్ధనలు ఫలించాలంటే, కోర్కెలు తీరాలంటే భక్తి పూరితముగా సాయిభగవానుని ప్రార్థించి గురువారం రోజున ఈ వ్రతమును ప్రారంభిచాలి.
5. ఉదయమైనను, సాయంత్ర సమయమైనను ఈ పూజను ఆచరించవచ్చును. ఒక పలకను సింహాసనముగా అమర్చి ఒక వస్త్రమును దానిపై పఱచి దానిపై సాయినాథుని పటమును గాని విగ్రహముగా గాని ప్రతిష్ఠించి సాయినాథుని శిరసుపై చందనం మరియు కుంకుమ తిలకం దిద్దాలి. పూలమాలను గాని పసుపు రంగు పుష్పములను గాని సాయినాథునికి సమర్పించాలి. దీప స్తంభంలోసాయిజ్యోతిని వెలిగించి సాంబ్రాణి, అగరు దూపములను సమర్పించి సాయిబాబా వ్రతగాథను భక్తితో(అధ్యయనం చేయాలి) చదువాలి, ధ్యానంచేస్తూ సాయిబాబాను ప్రార్థించాలి. హృదయపూర్వకంగా ప్రార్ధనలను, భక్తితో కోర్కెలకు విన్నవించుకోవాలి. తరువాత సాయినాథునికి నైవేద్యమును సమర్పించాలి. పవిత్ర ఆహార రూపంలోనున్న చక్కరగాని, మిఠాయిగాని, ఫలములు గాని నైవేద్యముగా సమర్పించాలి. వ్రతంలో కూర్చున్న వారికి పవిత్ర ప్రసాదమును సమంగా పంచి భుజించాలి.
6. పాలుగాని, కాఫీగాని, టీగాని లేకా మిఠాయిలను గాని ఫలములను గాని ఆహారముగా సేవించో లేక వ్రతమును ఆచరించు భక్తుడు ఒకే పూట (మధ్యాహ్నం /రాత్రి) ఆహారం సేవించి వ్రతమును ఆచరించాలి. పూర్తిగా ఉపవాసం ఉండి గాని లేకా ఆకలి కడుపుతో గాని ఈ వ్రతం ఆచరింపరాదు.
7. వీలైనచో 9 గురువారములు సాయి మందిరమునకు వెళ్లి ప్రార్థించాలి. సాయిబాబా మందిరం దగ్గరలో లేని పక్షంలో గృహంలోనే అత్యంత భక్తితో పూజను ఆచరించాలి.
8. భక్తులు వేరే గ్రామానికి వెళ్ళిన ఆ వ్రతమును కొనసాగించవచ్చును.
9. ఈ తొమ్మిది గురువారంలు స్త్రీలు మైలపడితే లేకా ఏదో కారణం చేత గాని పూజను ఆచరించనిచో ఆ గురువారం వదిలిపేయవచ్చును. ఈ వదిలిపేయబడిన గురువారం లెక్కించరాదు. మరియు రాబోవు గురువారం ఈ పూజను ఆచరించి 9 గురువారంలు పూర్తిచేయాలి.

### ఉద్యావన నియమాలు

1. తొమ్మిదవగురువారం 5 మంది బీదలకు అన్నదానం చేయాలి.
2. ఈ వ్రతం యొక్క శక్తిని ప్రజలకు తెలియ జేయడానికి “సాయిబాబా వ్రతం పుస్తకములను “ తొమ్మిదోగురువారం దినం పూజ గృహమునందు ఉంచి పూజించి ఇతరులకు పంచితే పుస్తకం ప్రసాదముగా అందుకునే వారకి దైవానుగ్రహం లభించును.

## పైన చెప్పిన నియమాలతో ఈ వ్రతమును ఆచరించి ఈ దానములు గావించినచో సాయిబాబా కృపతో భక్తుని యొక్క కోర్కెలు, ప్రార్ధనలు నెరవేరును.

# సాయిబాబా వ్రత గాథ

కోకిల అను సాధుపైన స్త్రీ తన భర్త మహేష్‌తో ఒక నగరంలో నివసిస్తుంది. పరస్పర ప్రేమానురాగాలతో, అన్యోన్యంగా వారు సంసారం సాగిస్తున్నారు. కాని మహేష్‌ది దెబ్బలాడు స్వభావం మరియు అతని మాటలలో, భాషలలో సభ్యత అను హద్దులే ఉండేవికావు. ఇరుగు పొరుగు వాళ్లకు మహేష్ స్వభావం చాల ఇబ్బంది కరంగా ఉండేది. కాని కోకిల చాలా శాంత స్వభావురాలైన భక్తురాలు. అపారమైన విశ్వాసంతో ఆమె చాలా సహనంతో అన్ని కష్టాలను సహిస్తూ వస్తూండేది. కాలక్రమంగా ఆమె భర్త యొక్క వ్యాపారం దెబ్బతినగా సంసారం సాగడమే కష్టంగా ఉండేది. కాని మహేష్ పొద్దస్తమానం ఇబ్బందులకు గురవుతూ చీటిమాటికి భార్యతో పోరాడుతూ ఉండేవాడు, ఒకరోజు మధ్యాహ్నంనందు ఒక సాధువు వారి గృహమునందు నిలిచాడు. ఆ సాధువు కోకిల దీనవదనం చూసి బియ్యం మరియు పప్పు బిక్షం అడుగుతూ సాయిబాబా నిన్ను అనుగ్రహించుగాక అని కోకిలను దీవించాడు. కోకిల చాలా బాధపడుతూ ఈ జీవితంలో తనకు సంతోషమనేది రాయబడి లేదంటూ తన విషాద గాథను చెప్పుకుంది.

ఆసాధువు ఆమెను సాయిబాబా వ్రతమును 9 గురువారములు ఆచరించమని ఊపదేశించినాడు. వ్రత సమయమునందు పళ్ళు పానీయములు లేక ఒక పూట ఆహారం మాత్రము భుజించాలని ఆదేశించాడు. సాధ్యమైతే సాయిబాబా మందిరానికి వెళ్లి ప్రార్ధించాలిని లేదా గృహంలో సాయి పూజను ఆచరించి 9 గురువారంలు తన శక్తి సమర్ధ్యాలకు అనుగునంగా నిర్దేశించబడిన నియమాలను అనుసరించి బీదలకు అన్నదానం గావించి 5 మందికి లేక 11 మందికి శ్రీసాయి వ్రత పుస్తకములను ఊచితంగా వితరణ గావించాలి. ఈ వ్రత ఆచరణ చాల మహత్వపూరిత మైనది, మరియు కలియుగానికి చాల యుక్తమైనది. ఈ వ్రతం భక్తుని యొక్క కోర్కెలను తీర్చును. కాని భక్తునికి సాయిపై ప్రగాడ విశ్వాసం మరియు భక్తి ఉండాలి. ఏ భక్తుడైతే ఈ వ్రతమును నియమానుసారంగా భక్తి శ్రద్ధలతో ఆచరించునో అతని సమస్త కోరికలు, ప్రార్ధనలు సాపల్యం గావించును, సాయిబాబా అనుగ్రహం లబించును. అని సాధువు చెప్పెను.

కోకిల గూడా ఈ నవ గురువార వ్రతం ఆచరించాలన్న దీక్షను గైకొని నిర్ధేశించబడిన సమయానుసారంగా బీద సాదలకు అన్నదానం గావించి సాయి వ్రత పుస్తకలమును తొమ్మిదవ గురువారం ఊచితంగా వితరణ గావించి వ్రత దీక్షను పూర్తిగావించినది. అలాకొన్ని రోజులు గడిచిన పిమ్మట ఆమె కష్టాలన్ని మాయమైనవి. గృహంలో సుఖ శాంతి వెలిసినది. మహేష్ యొక్క కలహ స్వభావం శాశ్వతంగా అంతరించినది. అతని వ్యాపారం కొనసాగినది. వారి జీవనం వృద్ధి చెందినది మరియు ఆనందంతో జీవనం కొనసాగించడం మొదలు పెట్టారు. ఒకదినం సూరత్ నుండి కోకిల యెక్క బావ అతని భార్య కోకిల ఇంటికి విచ్చేసారు.వారు తన పిల్లలు చదువులో బాగా వెనుక పడ్డారనియు, పరీక్షలలో ఉత్తీర్ణులు కాలేదని వాపోయారు. కోకిల వారికీ 9 గురువారంల సాయిబాబా వ్రతమును గూర్చి వివరించినది. ఆత్మవిశ్వాసం మరియు సహనంతో సాయిబాబాను ప్రార్ధించినచో వారి పిల్లలు చదువులలో ప్రగతి చూపునని వారికి సలహా ఇచ్చినది. కోకిల యొక్క బావ భార్య వారికి వ్రతం యొక్క వివరణలను చెప్పమంది. తొమ్మిది గురువారములు ఫలములు, పాణియములు తీసుకుని ఉపవాసం ఉండి తొమ్మిది గురువారములు సాయి మందిరమలో సాయినాథుని దర్శనం చేసుకోవాలి.

ఏ భక్తుడైన స్త్రీ పురుష వయస్సు భేదము లేకుండా ఈ వ్రతమును ఆచరించవచ్చును.
ఏ కులము వారైన సరే, ఏ మతము వారైనా సరే ఈ వ్రతమును ఆచరించవచ్చును.
ఈ వ్రతమును సంపూర్ణ ఆత్మవిశాసంతో మరియు అత్యంత భక్తితోనూ ఆచరించినచో మహాత్వపూరితమైన ఫలము ప్రాప్తించును.
ప్రార్ధనలు ఫలించాలంటే, కోర్కెలు తీరాలంటే భక్తిపూరితముగా సాయిభగవానుని ప్రార్ధించి గురువారం రోజున ఈ వ్రతమును ప్రారంభిచాలి.
ఉదయమైనను, సాయంత్ర సమయమైనను ఈ పూజను ఆచరించవచ్చును. ఒక పలకను సింహాసనముగా అమర్చి ఒక వస్త్రమును దానిపై పఱచి దానిపై సాయినాథుని పటమును గాని విగ్రహముగా గాని ప్రతిష్ఠించి సాయినాథుని శిరసుపై చందనం మరియు కుంకుమ తిలకం దిద్దాలి. పూలమాలను గాని పసుపు రంగు పుష్పములను గాని సాయినాథునికి సమర్పించాలి. దీప స్తంభంలోసాయిజ్యోతిని వెలిగించి, సాంబ్రాణి, అగరు దూపములను సమర్పించి సాయిబాబా వ్రతగాథను భక్తితో(అధ్యయనం చేయాలి) చదువాలి, ధ్యానంచేస్తూ సాయిబాబాను ప్రార్ధించాలి. హృదయపూర్వకంగా ప్రార్ధనలను, భక్తితో కోర్కెలకు విన్నవించుకోవాలి. తరువాత సాయినాథునికి నైవేద్యమును సమర్పించాలి.పవిత్ర ఆహార రూపంలోనున్న చక్కరగాని, మిఠాయిగాని, పలములు గాని నైవేద్యముగా సమర్పించాలి. వ్రతంలో కూర్చున్న వారికి పవిత్ర ప్రసాదమును సమంగా పంచి భుజించాలి.
పాలుగాని, కాఫీగాని, టీగాని లేకా మిఠాయిలనుగాని ఫలములను గాని ఆహారముగా సేవించో లేక వ్రతమును ఆచరించు భక్తుడు ఒకే పూట (మధ్యాహ్నం/రాత్రి) ఆహారం సేవించివ్రతమును ఆచరించాలి. పూర్తిగా ఉపవాసం ఉండి గాని లేకా ఆకలి కడుపుతో గాని ఈ వ్రతం ఆచరింపరాదు. వీలైనచో 9 గురువారములు సాయి మందిరమునకు వెళ్లి ప్రార్ధించాలి. సాయిబాబా మందిరం దగ్గరలో లేని పక్షంలో గృహంలోనే అత్యంత భక్తితో పూజను ఆచరించాలి.
భక్తులు వేరే గ్రామానికి వెళ్ళిన ఆ వ్రతమును కొనసాగించవచ్చును.
ఈతొమ్మిది గురువారంలు స్త్రీలు మైలపడితే లేకా ఏదో కారణం చేత గాని పూజను ఆచరించనిచో ఆ గురువారం వదిలివేయవచ్చును. ఈ వదిలివేయబడిన గురువారం లెక్కించరాదు. మరియు రాబోవు గురువారం ఈ పూజను ఆచరించి 9 గురువారంలు పూర్తిచేయాలి.
పైవిధముగా సాయివ్రతం చేయాలనీ కోకిల వారికి వివరించింది. కొన్ని దినముల తరువాత సూరత్ లో ఉన్న కోకిల అక్కా బావల నుండి కోకిలకు ఉత్తరం వచ్చింది. ఆమె పిల్లలు సాయి వ్రతమును ప్రారంబించినారనియు, పిల్లలు బాగా చదువుతున్నారనియు, తాము సహితం వ్రతం ఆచరించు సాయి వ్రతం పుస్తకములను ఉచితంగా పంచినామని ఆ ఉత్తరం ద్వార తెలియజేసారు. ఈ వ్రతం ఆచరించడం ద్వార ఆమె స్నేహితురాలు యొక్క కుమార్తెకు ఒక చక్కని అబ్బాయితో వివాహం నిశ్చయమైనదనియు, పక్కింటి ఆమె నగల పెట్టె కనపడకపోగా వారు సాయి వ్రతం ఆచరించిన 2 నెలలకు పోగొట్టుకున్న నగల పెట్టెను ఎవరో అగంతకుడు వారికి పంపాడని, ఆ ఉత్తరం ద్వార తెలియచేసింది. ఇంత అద్భుతమైన అనుభవాలను ఉత్తరం ద్వార కోకిలకు తెలియచేసింది. కోకిల సాయి భగవానుని శక్తిని సాయివ్రత మహిమను తెలుసుకొనినది. దీనితో సాయినాధుని మీదున్న భక్తి మరీ ఘాడమైనది. ఓ సాయినాథా! మమ్ము దీవించుము, మా పై నీ కరుణా కృపను చూపుము.

# సాయిబాబా వ్రతం యొక్క అద్భుత ప్రయోజనములు

**మోకాలి నొప్పి అద్భుతముగా నయమైనది.**
**(నిషాజాని గారి అనుభవం)**

తనకున్న రోగం ఏదైనా కాని ఆ భక్తుడు సంకటంతో, నిరాశతో కడకు సాయి పాదములందు శరణాగతుడై సాయిని ప్రార్థించితే ఆ భాధలు తొలగిపోతాయి, ఆ రోగం నుండి కోలుకొనును.

నేను మోకాళ్ళనొప్పితో తీవ్రంగా బాధపడుతుండేదాన్ని. కొన్ని దినముల క్రితం నా కాలువిరగింది. శస్త్రచికిత్స అవసరముందని వైద్యుడు సలహా ఇచ్చాడు. కాని నేను వద్దాన్నాను. కొన్ని రోజుల తరువాత నేను కోలుకున్నాను. ఆకస్మికంగా నొప్పి మళ్ళీ మొదలైనది. ఒక్క వారం మొత్తం ఒక్క అడుగు వేయడానికి కూడా వీలు కాలేదు. సెలవు రోజుల్లో మా కుటుంబ సభ్యులందరూ షిరిడీ పయనానికి రాజస్థాన్ పయనానికి ఏర్పాటు చేసారు. వారి వెంట వెళ్ళాలన్న యోచన కూడా చేయడం సాధ్యం కాలేని స్థితిలో నేనున్నాను. నా కాళ్ళ బాధ తీవ్రతతో నా దుస్థితిని చెప్పకొని చాలా దు:ఖించి నాజీవితంలో ఇకముందెన్నడు నయంకాదన్న భావంతో కృశించి పోయాను. కాని నాకు సాయినాథునిపై నమ్మకం, భక్తి ఎక్కువ. ఇంతకు ముందే ఎన్నో సార్లు ఉపవాసంతో ప్రార్థించాను. కాని నిర్దేశించబడిన నియమాలు పాటించలేదు. పరిచయస్తులొకరు నవగురువారముల సాయివ్రత మహిమను నాకు తెలియపరిచారు. నేను ఆవ్రతమును ఆచరించాలన్న కోరిక నాకు కలిగినది. ఏలాగో ధైర్యం తెచ్చుకొని నా స్కూటర్ మీద సాయి మందిరానికి వెళ్ళాను. నేను షిర్డిని దర్శించాలని, రాజస్థానుకు పయనించాలనియు నా కాళ్ళ బాధ అతి తీవ్రంగా ఉండబట్టి ఇదెల సాధ్యమనియు ఈ సాయిమందిరం నుండి బయట అడుగు పెట్టగానే నా మోకాళ్ళ నొప్పి నయమయిందంటే నేను తొమ్మిది గురువరంలా సాయివ్రతమును ఆచరించిదునని ప్రతిజ్ఞ చేసి సాయి కరుణామయుని భక్తిపూర్వంకంగా ప్రార్థించాను.

నా జీవతంలో అటువంటి అద్భుతమైన మహాత్వ్యమును ఎప్పుడు అనుభవించలేదు. నేనెప్పుడు సాయి మందిరం నుండి బయటికి అడుగు పెట్టగానే నా మోకాలి నొప్పి బాధ అత్యాశ్చర్యకరంగా అదృశ్యమైనది. నా ఆనందానికి అంతు లేకుండా పోయింది. నేనుషిరిడి, రాజస్థానులకు వెళ్ళాను. ఎంతో దూరం నడిచాను. కొండలపైకి సైతం ఏనొప్పి లేక సాయినాథుని ఆశీర్వాదంతో నడిచాను.

## <u>ఎస్.ఎస్.సి పరీక్షలలో మంచి శాతం మార్కులతో ఉత్తీర్ణురాలయ్యాను</u>

హితల్ అనే అమ్మాయి తన చదువు మీద ఆసక్తి చూపలేక ఎలాగో 9వ తరగతి అతి కష్టం మీద పూర్తి చేసింది.

తనకు జ్ఞాపకశక్తి చాలా వరకు తగ్గిపోయిందని చెబుతూ ఉండేది. హితల్ తల్లిదండ్రులకు తమ కూతురు ఎలా పదవ తరగతి పూర్తిచేస్తుందోనని చాలా బాధా పడేవారు. క్వార్టర్లీ పరిక్షలోను అన్ని సబ్జెక్టులలోతప్పింది . కొందరు శ్రేయోభిలాషులు తొమ్మిది గురువారముల సాయి వ్రతం చేయమని సలహా ఇచ్చారు. ఆ విధంగానే హితల్ సాయి వ్రతం ఆచరించి ఆ దీక్షను భక్తి శ్రద్ధలతో పూర్తి చేసింది. ఈ వ్రతం కాగానే క్రమంగా హితల్ యొక్క జ్ఞాపకశక్తి వృద్ధి అయినది. మొదట పిర్యాదు చేసిన పంతుల్లందరు హితల్ను అభినందించ సాగారు. సాయినాథుని కృప వల్ల హితల్ పదవ తరగతిలో 75% మార్కులతో ఉత్తీర్ణురాలై 11వ తరగతిలో సైన్సు గ్రూప్‌లో చేరినది.

# గడ్డ నయమైనది

ప్రీతి చెవుల్లో తీవ్రమైన నొప్పి ప్రారంభంమైనది. చాలా వరకు వినికిడి శక్తి సైతం తగ్గిపోయింది. ఇ.ఎన్.టి నిపుణుల పరిశోధాన సాయంతో చెవుల లోపలి బాగంలో ఒక పెద్ద గడ్డ పెరుగుతుందని శస్త్ర చికిత్స అనివార్యమనియు బైయాప్సీ తీయించి ఆ రోగం పేరు కూడా చెప్పి ఆపరేషన్ కొరకు రోజు కూడా నిర్ణయించారు. ప్రీతి కుటుంబ సభ్యులు కలత పడ్డారు. కాని ప్రీతి మాత్రం కలత చెందలేదు. తాను **9** గురువారముల సాయి వ్రతమును ఆచరించి తీరాలని పట్టుబట్టి ఆపరేషనును ముందుకు నెట్టుకుంది. బీదలకు అన్నదానం మరియు సాయిబాబా వ్రత మహిమ పుస్తకములు ఉచితంగా వితరణ గావించి భక్తి శ్రద్ధలతో శ్రీ సాయి వ్రతమును పూర్తి చేసినది. తరువాత ఆమె ఆరోగ్యం కుదుటపడి ఆపరేషన్ అవసరం లేకుండా పోయింది.

## వివాహమైన **18** సంవత్సరాలకు శిశువును ప్రసవించి మాతృమూర్తియైన అద్భుతం

మహేంద్ర మరియు రేఖా బిడ్డలు లేని దంపతులు, బిడ్డలు లేని కారణంగా తన అత్తమామలతో అనేక విధములుగా అవమానం పాలైనది రేఖా. ఎన్నో వైద్యములు చేయించుకున్నది రేఖ, కాని మాతృమూర్తి కాలేక పోయినది. ఆ దంపతులు ఎంతోమంది జ్యోతిష్యులను సంప్రదించినా ఫలితం లేక పోయింది. రేఖ సర్కారీ ఉద్యోగం చేస్తుంది. ఒక రోజు రేఖ యొక్క సహోద్యోగి ఆమెకు సాయివ్రతం గురించి వివరించింది. రేఖ ఎంతో భక్తి శ్రద్ధలతో నవగురువారముల సాయి వ్రతంను ఆచరించి బీదసాదలకు అన్నదానం మరియు సాయివ్రత మహిమ పుస్తకములు వితరణ గావించింది. అలా కొన్నిరోజులకు రేఖ గర్భము ధరించి ఒక పండంటి పాపకు జన్మనిచ్చినది.

# బదిలీ ఆజ్ఞ రద్దుచేయబడినది

నీల ఒక కార్యాలయంలో పని చేస్తుంది. ఆమెకు అహ్మదాబాద్ నుండి కచ్ కు బదిలీ అయినది. నీల అమ్మగారు చాలా కలత చెందింది. క్రమంగా జబ్బులో పడింది. బదిలీ ఆజ్ఞను రద్దు చేయమని ప్రార్థిస్తూ ఉన్నతాదికారులకు విన్నవించుకుంది. కాని ఇంకో పది రోజుల్లో ఆమె గాని బదిలీ అయిన చోటులో హాజరు కాని పక్షంలో ఆమెను పనిలో నిండి తీసివేయబడునని ఇంకో ఆర్డర్ వచ్చినది. అందుచేత అంతదూరం ఆ అమ్మాయిని ఒంటరిగా ఎలా పంపడం అని నీల అమ్మగారికి మరీ కంగారు ఎక్కువైనది. ఆ రోజు గురువారం

నీల స్నేహితురాలు నందిత ఇంటికివచ్చింది. నీల పరిస్థితులను గమినించి తొమ్మిది గురువారముల సాయి వ్రతం గురించి వివరించినది. ఆ ప్రకారమే నీల ఆ రోజే వ్రతం ఆరంభించింది. ఆమె యొక్క కచ్ బదిలీ రద్దు చేయబడినదనియు ఆశ్చర్యకరమైన ఒక ఉత్తరం నీలకు మూడవరోజు అందింది. ఈ సంఘటనతో సాయి పైన నీలకు మరింత విశ్వాసం, భక్తి పెరిగింది. నీల దీక్షను పట్టుదలతో భక్తి విశ్వాసాలతో సాయి వ్రతం పూర్తిచేసి సాయివ్రత పుస్తకములు ఉచితంగా పంపిణి చేసి సాయి భక్తిని ప్రచారం చేసినది.

# మరికొన్ని అద్భుతాలు

ఒక అందమైన, విద్యావంతుడైన వ్యక్తి ఒక ప్లీడరుగారి కార్యాలయంలో వృత్తి చేస్తున్నాడు. ఏదో కారణాల వల్ల అతనికి వివాహం కాలేక పోయింది. కాని **9** గురువారముల సాయివ్రతం ఆచరించగానే ఒక అందమైన, విద్యావంతురాలైన, సుగుణవంతురాలైన ఒక సంస్థలో వృత్తి చేస్తున్న అమ్మాయితో అతనికి వివాహం నిశ్చయింపబడినది.

---

ఒక వ్యాపారస్తుడు తన వ్యాపారంలో అనేక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది మరియు అతని రాబడి క్రమంగా క్షీణించడం మొదలు పెట్టింది. అతను సాయి వ్రతం చేపట్టగానే ఆయన వ్యాపారం వృద్ధి చెందినది. అతడు తన వ్యాపారంలో ఎంతో వృద్ధి సాధించి కోట్లు సంపాదించినాడు.

---

ఒక యువకుడు ఎమ్.కాం డిగ్రీ ఉన్న తనకు తగ్గ ఒక మంచి వృత్తి లభించలేదు. అతను తనతల్లితో సైతం తొమ్మిది గురువారముల సాయివ్రతం ఆచరించి నిర్దేశించబడిన విధముగా సాయివ్రతమును ఆచరించి సమస్త నియమాలను పాటించిన పిమ్మట ఆ యువకునికి ఓ మంచివృత్తి లభించింది.

---

ఒక కళాకారునికి తన సంపాదనతోనే తన కుటుంబాన్ని పూర్తిగా పోషిస్తున్నాడు. టి.వి.లో గాని సినిమా లో గాని మంచి పాత్రలు లభించక చాల కష్ట పడుతుండే వాడు. తొమ్మిది గురువారముల సాయివ్రతం ఆచరించి నిర్దేశించబడిన విధముగా సాయివ్రతమును ఆచరించిన పిమ్మట టి.వి లోను, సినిమాలోనూ మంచి పాత్రలు లభించి చాల అభివృద్ధి సాధించాడు.

# సాయి స్మరణం

నను దీవించు సాయి! నను దీవించు సాయి!

నీ శిశువును  దీవించుము సాయి !
నా మొఱలను వినుము
నాలో భక్తిని స్థిరపరుచుము
నను  దీవించు సాయి! నను దీవించు సాయి!

నా బాధలు తీర్చుము
ఆనందము నాలో చిలుకుము
నా పాపల ప్రార్థన వినుము
నను  దీవించు సాయి! నను దీవించు సాయి!

సాయిరామే జీవనం సాయిరామే ప్రార్థనము
సాయిరామే ఆనందం సాయిరామే కీర్తనము
సాయిరామే భాగ్యము సాయిరామే స్వర్గము
నను దీవించు సాయి! నను దీవించు సాయి!

సాయిరామే  తృప్తి
సాయిరామే శాంతి
సాయిరామే భగవతుని అవతారము
సాయిరామే విశ్వము
సాయిరామే కరుణామూర్తి, సాయిరామే వివేక స్ఫూర్తి
నను  దీవించు సాయి! నను దీవించు సాయి!

సాయిరామే సత్ప్రవర్తన
సాయిరామే మోక్షం
సాయిరామే కర్తవ్యము
సాయిరామే పరమ సత్యము
నను  దీవించు సాయి! నను దీవించు సాయి!

సాయిరామే ఏసుక్రీస్తు
సాయిరామే హిందుమనుజుడు
సాయిరామే ఇస్లాం మతస్తుడు
నను  దీవించు సాయి! నను దీవించు సాయి!

సాయిరామే బ్రహ్మ విష్ణు మహేశ్వరుడు
సాయిరామే నిరాడంబరుడు, సాయిరామే మాతా పితా గురు దేవుడు
సాయిరామే ప్రాణ జీవుడు, సాయిరామే ఆత్మా రాముడు
నను  దీవించు సాయి! నను దీవించు సాయి!

# శ్రీ దత్తాత్రేయ ప్రాత:స్మరణమ్

శ్లో!! ప్రాత:స్మరామి కరుణా పరుణాలయంత్వం
శ్రీదత్త మార్త వరదం వరదండహస్తం !
నంతం నిజార్తి శమనం దమనం వినీత
స్వాంతర్గతాఖిలమలం విమలం ప్రశాంతం !!
శ్లో!! ప్రాతర్భజామి భజదిష్ట వరప్రదంతం
దత్తం ప్రసాద సదనం వరహీదంతం !

కాంతం ముదా:త్రితనయం భావవిమోక్షహేతుం
సేతుం వృషస్య పరమం జగదాది హేతుం !!
శ్లో!! ప్రాతర్నమామి ప్రయతో నసూయా
పుత్రం స్వమిత్రం యమితో నసూయ !
భూయాంసి అప్తాన్తమిహార్తబంధుం
కారుణ్యసింధుం ప్రయమామి భక్త్యా !!
శ్లో!! లోకత్రయ గురోర్యస్తు శ్లోకత్రయం మిదం పదేత్
శ్రీ దత్తాత్రేయ దేవస్య తన్య సంసారఖీ: కుత:

# శ్రీ షిరిడి వాస ద్వారకమాయి

పల్లవి: షిరిడి వాస ద్వారకమాయీ
నిను వీడలేము ప్రభూ
బూటి వాడలోనా రోజు కొక్క రీతి
సేవలందుకొనుచు మమ్ము మరిచినావా
నీ కరుణ లేని జన్మా నిరుపయోగామయ్య
నీ మహిమ చూపి మమ్ముబ్రోవవయ్యా
నీ దరహాసం ఒక్క సారి చాలు ఒక్కసారి చాలు ప్రభూ **||షిరిడి||**

యోగులలో నీవు ఆత్మయోగివయ్యా
వేదాల సారం నీవే కదయ్యా
రాగాలలోని రాగం మమతానురాగం
భావాలలో భావం అనుభవసారం
అని మాకు తెల్పి మంచి దారి చూపి మము బ్రోచినావు ప్రభూ**...||షిరిడి||**

# సాయిరామ స్తోత్రమ్

శివం నిత్యమేకం విభుం తారకాభం సుభకార మకార సూన్యం సు మాన్యం
మహేశం కలేశం సురేశం పరేశం నరేశం నీరీశం మహీశం ప్రపద్యే
విశుద్ధం పరం సచ్చిదానంద రూపం గుణధార మాధార హీనం పరేణ్యం
మహాంతం నిభాంతం గుహాంతం గుణాంతం సుభాంతం స్వయం సాయిరామం ప్రపద్యే ||
నిజే మానస మందిరే సన్నిదేహి ప్రసీద ప్రసీద ప్రబో సాయినాథ
త్వమే వాసి దైవం పరం యే యదేకం సుచైతన్య మేతత్త్వ ధన్యం నమస్తే ||
నమ: సచ్చిదానందరూపాయ తస్మై నమోదేవ దేవాయ రామాయ తుభ్యం
నమో భక్తి యుక్తాను రుక్తాయ తుభ్యం నమ: పుణ్య పుంజైకలభ్యాయ తుభ్యం ||
నమో వేద వేద్యాయ చాద్యాయ పుంసే నమ: పుండరీకాయ తాక్షాయ తుభ్యం
నమో విశ్వకర్త్రే నమో విశ్వహార్త్రే నమో విశ్వ భోక్త్రే నమో విశ్వ ధాత్రే ||
నమో విశ్వనేత్రే నమో విశ్వజైత్రే నమో విశ్వపిత్రే నమో విశ్వ త్రాతా
నమస్తే నమస్తే సమస్త ప్రపంచ ప్రమోద ప్రభోధ ప్రమాణ ప్రవీణ ||
పవిత్రం చరిత్రం విచిత్రం త్వదీయం నరాయే స్మరం త్వస్వహం సాయిరామ

భవంతం భవాతం భరత్యోభజంతో లభంతే సదానంద మానంద రూపం ||
సపుణ్యా: సగణ్యా: శరణ్యో మయాయం నరో పేద యోదేవ చూడామణిం త్వాం
సదాకారమేకం చిదానంద రూపం మనోతివాగతం పరం సాయిధామ ||
సదా సాయి రామేతి నామామృతం తే సదా సాయి మానంద నిష్యంద కందం
పిబంతం నమంతం సుదంతం హసంతం హనుమంతా సుందర్బజే తం నితాంతం
శరీరం కళత్రం సుతం బంధువర్గం వయస్యం ధనం సత్య భృత్యం భువంచ
సమస్తత్వ మేవా నమో సాయి దేవా ప్రసీద ప్రసీద శ్రియం శ్రేయ సాత్వం
ప్రసీద ప్రసీద ప్రచండ ప్రతాప ప్రసీద ప్రసీద ప్రచండారికల
ప్రసీద ప్రసీద ప్రసన్నానుకంపన్ ప్రసీద ప్రసీద ప్రభో సాయిరామ ||

# శ్రీ సాయిబాబా చాలీసా

షిరిడి వాస సాయిప్రభో - జగతి మూలం నీవే ప్రభో
దత్తదిగంబర అవతారం - నీలో సృష్టికి వ్యవహారం
త్రిమూర్తిరూపా ఓసాయి - కరుణించు కాపాడోయి
దరశనమీయగ రావయ్య - ముక్తికి మార్గం చూపవయా||షిరిడి||

కఫినీవస్త్రము ధరియించి - భుజమునకు జోలి తగిలించి
నింబ వృక్షపుఛాయలలో - ఫకీరు వేషపు ధారణలో
కలియుగమందున వెలిసితివి - త్యాగం సహనం నేర్పితివి
షిరిడి గ్రామం నీవాసం - భక్తుల మదిలో నీ రూపం ||షిర్డి||

చాంద్ పాటిల్ ను కలుసుకొని - అతనిబాధలు తెలుసుకొని
గుఱ్ఱము జాడ తెలిపితివి – పాటిల్ బాధను తీర్చితివి
వెలిగించావు జ్యోతులను - నీవుపయోగించి జలము
అచ్చెరువొందెను ఆ గ్రామం - చూసి వింతైన దృశ్యం ||షిర్డి||

భాయిజా చేసెను నీ సేవ - ప్రతిఫలమిచ్చావో దేవా
నీ ఆయువును బదులిచ్చి – తాత్యాను నీవు బ్రతికించి
పశుపక్షులను ప్రేమించి – ప్రేమతో వాటిని లాలించి
జీవులపైన మమకారం – చిత్రమయా నీ వ్యవహారం ||షిర్డి||

నీ ద్వారములో నిలిచితిని - నిన్నే నిత్యం కొలిచితిని
అభయమిచ్చి బ్రోవుమయా - ఓ షిర్డీ దయామయా
ధన్యము ద్వారకామాయి - నీలో నిలిచెను శ్రీ సాయి
నీ ధుని మంటల వేడిమికి - పాపము పోవును తాకిడికి ||షిర్డి||

ప్రళయకాలము ఆపితివి - భక్తులను నీవు బ్రోచితివి
చేసి మహమ్మారీ నాశనం - కాపాడీషిరిడీ గ్రామం
అగ్నిహోత్రి శాస్త్రికీ - లీలా మహత్మ్యం చూపించి
శ్యామాను బ్రతికించితివి - పాము విషము తొలగించి ||షిర్డి||

భక్త భీమాజికి క్షయరోగం - నశించే అతని సహనం
ఉదీ వైద్యం చేసావు - వ్యాధిని మాయం చేసావు
కాకాజీకి ఓ సాయి - విఠల దర్శనమిచ్చితివి
దామూకిచ్చి సంతానం - కలిగించితివి సంతోషం ||షిర్డి||

కరుణాసింధు కరుణించు - మాపై కరుణా కురిపించు
సర్వం నీకే అర్పితము - పెంచుము భక్తిభావమును
ముస్లిం అనుకొని నిను మేఘా - తెలుసుకొని అతని బాధ
దాల్చి శివశంకర రూపం - ఇచ్చావయ్యా దర్శనము ||షిర్డి||

డాక్టరుకు నీవు రామునిగా - బల్వంత్ కు శ్రీ దత్తునిగా
విమోనాకర్ కు మారుతిగా - చిదంబరంకు శ్రీ గణపతిగా
మార్తాండ్ కు ఖండోబాగా - గణుకు సత్యదేవునిగా
నరసింహస్వామిగా జోషికి - దర్శనమిచ్చిన శ్రీ సాయి ||షిర్డి||

రేయిపగలూ నీ ధ్యానం - నిత్యం నీ లీలాపఠనం
భక్తితో చేయండి ధ్యానం - లభించును ముక్తికి మార్గం
పదకొండు నీ వచనాలు - బాబా మాకవి వేదాలు
శరణమని వచ్చిన భక్తులను - కరుణించి నీవు బ్రోచితివి ||షిర్డి||

అందరిలోన నీ రూపం – నీ మహిమ అతిశక్తిమయం
ఓ సాయి మేము మూఢులము – ఒసగుమయా మాకు జ్ఞానమును
సృష్టికి నీవేనయ మూలం – సాయి మేము సేవకులం
సాయి నామము తలిచేదము – నిత్యము సాయిని కొలిచెదము ||షిర్డీ||
భక్తి భావన తెలుసుకొని – సాయిని మదిలో నిలుపుకొని
చిత్తముతో సాయి ధ్యానం – చెయ్యండీ ప్రతినిత్యం
బాబా కాల్చిన ధుని ఊది – నివారించును అది వ్యాధి
సమాధినుండి శ్రీ సాయి – భక్తులను కాపాడెనోయి ||షిర్డీ||
మన ప్రశ్నలకు జవాబులు – తెలుపును సాయి చరితములు
వినండి లేక చదవండి – సాయి సత్యము చూడండి
సత్సంగమును చేయండి – సాయి స్వప్నము పొందండి
భేద భావమును మానండి – సాయి మన సద్గురువండి ||షిర్డీ||
వందనమయ్యా పరమేశా - ఆపద్బాంధవ సాయీశా
కరుణామూర్తి ఓ సాయి - కరుణతో మము దరిచేర్చు
సమాధినుండి శ్రీ సాయి - భక్తులను కాపాడునోయి
మా మనస్సే నీ మందిరము - మా పలుకులే నీ నైవేద్యం

## శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ మహారాజ్‌కీ జై

**ఓం శాంతి: శాంతి: శాంతి:**

# శ్రీ సాయిబాబా గారి 11 వచనాలు

1) ఎవరైతే షిరిడికి వస్తారో వారి కష్టాలు కడతేరును !
2) ఎవరైతే నా సమాధిని దర్శించుతారో వారి కోరికలు నెరవేరును !
3) ఎవరైతే నా పై దృఢ విశ్వాసం ఉంచుతారో వారిని నేను ఎల్లప్పుడు కాపాడుతాను !
4) నేను నా శరీరాన్ని వదిలి వెళ్ళినా భక్తుల కొరకు పరుగెత్తి వస్తాను !
5) నేను నిత్య జీవిని సత్యదేవున్ని !
6) దేవుడు ఒక్కడే సర్వ మతాలు సమానమే !
7) నన్ను నమ్మిన వారి విశ్వాసాన్ని వమ్ము కానివ్వను !
8) నన్ను నీ రూపంలో పూజిస్తారో వారికి నేను ఆ రూపంలో దర్శనమిస్తాను !
9) నా శరణుకు వచ్చి ఖాళీగా వెళ్ళిన వారిని చూపండి ?
10) నాలో లీనమైన ప్రతి భక్తునికి నేను ఋణపడి ఉంటాను !
11) నన్ను నమ్మిన వారెవరైనా ఎన్నటికీ చెడిపోరు !

# శ్రీ సాయీశ్వరా

సాయీశ్వరా ! షిరిడీశ్వరా
పత్రీశ్వరా ! షిరిడీ పత్రీశ్వరా
సాయి సాయి సాయి సాయీశ్వరా
పత్రీశ్వరా ! షిరిడీ పత్రీశ్వరా

భక్త ఆధీనా పరమేశ్వరా
అవతారపురుష పురుషోత్తమా
పావనచరితా పరమాత్ముడా
మంగళరూపా మహిమాన్వితా

మనసార వేడెద మన్నించరా
శాంతి స్వరూప సాయీశ్వరా
ప్రేమావతారా పత్రీశ్వరా
యోగసాధనాకార యోగీశ్వరా

# సాయీశా శరణం

సాయీశా శరణం ! శరణు సాయీశ
పత్రీశ శరణం ! శరణు పత్రీశ
బూటీశ శరణం ! శరణు బూటీశ
షిరిడీశ శరణం ! శరణు షిరిడీశ
రాజాది రాజా ! శరణు సాయిశ
ఓ యోగి రాజా ! శరణు సాయిశ
దత్తాంశ జాతా ! శరణు సాయిశ
ఆనంద రూప ! శరణు సాయిశ
సచ్చిదానంద ! శరణు సాయిశ
సద్గురు మూర్తీ ! శరణు సాయిశ
పరమ పవిత్ర ! శరణు సాయిశ
పావన చరిత్ర ! శరణు సాయిశ
జ్యోతి స్వరూపా ! శరణు సాయిశ
మాయా నిర్మల ! శరణు సాయిశ
ఆయోనిజవాస ! శరణు సాయిశ
బ్రహ్మాండ నాయక ! శరణు సాయిశ
సచ్చరిత వాసా! శరణు సాయిశ
సకల కళామయ ! శరణు సాయిశ
అనాధ రక్షక ! శరణు సాయిశ
ఆపద్బాంధవ ! శరణు సాయిశ
శ్రీ సాయినాథా ! శరణు సాయిశ
శ్రీ పత్రినాథా ! శరణు సాయిశ
శ్రీ బూటి నాథా! శరణు సాయిశ
శ్రీ షిరిడి నాథా ! శరణు సాయిశ
అవతార పురుషా! శరణు సాయిశ
త్రిలోక పూజిత ! శరణు సాయిశ
సర్వమతసార ! శరణు సాయిశ
శరణు శరణమయా! శరణు సాయిశ

# మేలుకొలుపు

ఓం శ్రీ సాయి బాబా ! శ్రిత పారిజాతా
పరమ పావన శ్రీ సచ్చరిత్రా
మేలుకోవయ్యా శ్రీ షిరిడి వాసా
మేలుకో ! మమ్మేలుకో ! ఏలుకోవయ్యా శ్రీ సాయిబాబా
మందారమకరంద మనోభిరామా

సమస్త కళ్యాణ గుణాభిరామా
సర్వమతసార శ్రీ సాయిబాబా
మేలుకో ! మమ్మేలుకో ! ఏలుకోవయ్యా శ్రీ షిరిడి వాసా
అయోనిజవాసా శ్రీ అవతారపురుషా
వేదాంత వేద్య శ్రీ పత్రివాసా
మధురాతి మధురశ్రీ మందగమనా
తెల్లవారావచ్చె మేలుకో ! మమ్మేలుకో ! ఏలుకోవయ్యా శ్రీ బూటి వాసా
భక్తులందు నిను కొల వచ్చినారు
సకల గణములు నినుచేర వేచినారు
మంగళధ్వనులు మిన్నంటి మారుమ్రోగె
మందహసరూపా శ్రీ మహిని వాసా
మేలుకో ! మమ్మేలుకో ! ఏలుకోవయ్యా శ్రీ సాయిబాబా
కోడి కూసెను పక్షిరాగాలు తీసే
లేగదూడలు లేచి గంతులు వేచే
యక్ష కిన్నర గంధర్వులొచ్చినారు
మేలుకో ! మమ్మేలుకో ! ఏలుకోవయ్యా శ్రీ దత్తరూపా
తూర్పునభానుడుదయించే తేజమలరా
తొలికిరణాలునినుచూడా ఎగిసిపడెను
కనులు విప్పుము ఒకసారి కాంతిరూపా
మేలుకో ! మమ్మేలుకో ! ఏలుకోవయ్యా శ్రీ సాయిబాబా

# శ్రీ సాయి హారతి

మంగళంబిదే | సాయినాథా నీకు మంగళంబిదే
అఖిలాండకోటి | బ్రహ్మాండా రూపా
షిరిడి లోన వున్న | సాయినాథ నీకూ || మంగళం ||
దీనజనులపాలి | దీన బాందవనుచూ
ఆర్తితోడ పిలిచా | ఆచరించరావా || మంగళం ||
సద్గురుమూర్తి | మహారాజ నీకు || మంగళం ||
అఖిలాండవాస | మంగళంబిదే
బ్రహ్మాండరూప | మంగళంబిదే
ఓ యోగిరాజా | మంగళంబిదే
సచ్చితానంద| మంగళంబిదే
శాంతి స్వరూప| మంగళంబిదే
సద్గురుమూర్తీ | మంగళంబిదే
మహారాజ నీకు | మంగళంబిదే

# శ్రీ సాయి హారతి

సర్వస్య షిరిడీశుని నామ సంకీర్తన
సాయిశా షిరిడి సాయిశా

సర్వస్య పర్తీశుని నామ సంకీర్తన
పర్తీశ షిరిడి సాయిశా
నాగ:బియంటారు బాలసాయంటారు
సాయిశా షిరిడి సాయిశా
దత్తసాయంటారు పర్తిసాయంటారు
సాయిశా షిరిడి సాయిశా
సత్య సాయంటారు సాప సాయంటారు
సాయిశా షిరిడి సాయిశా
అన్ని దిశలలోనా హారతులు అందేవు
సాయిశా షిరిడి సాయిశా
ఓంకార రూపుడా  శ్రీకార రూపుడా
సాయిశా షిరిడి సాయిశా

# హరే సాయి హరే సాయి

హరే రామ హరే రామ రామ రామ హరే హరే
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
హరే సాయి హరే సాయి సాయి సాయి హరే హరే
హరే దత్త హరే దత్త దత్త దత్త హరే హరే

# అంతా సాయిమయం

అంతా సాయిమయం ఈ జగమంతా
సాయిమయం అంతా సాయిమయం
సాయి సాయి అని వేడుము మనసా..మనసా..ఆ..ఆ...(2)
సాయి నీడనే కోరుమో మనసా
సాయిపదములూ వీడకు మనసా
సాయే మనకు మార్గము మనసా ||అంతా||
ఏ రూపులో నున్నా సాయిని గనుమా
ఏ పేరుతో నున్న సాయిని గనుమా
ఏ చోట ఎందున్న సాయిని గనుమా
కనుపాపలా నిన్నూ కాయును మనసా || అంతా||
సత్యములోనున్నా సాయినీ చూడూ
ధర్మములోనున్న సాయినీ చూడు
సహనంలోనున్న సాయినీ గాంచీ
శాంతి సాధనంతో సాయిని గనుమా..||అంతా||
ప్రేమే ప్రేమకు మార్గము మనసా
ప్రేమే భక్తికి మార్గము మనసా
ప్రేమే శక్తి ప్రేమే సంపదా
ఈ జగమంతా ప్రేమమయంరా...||అంతా||